# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 212. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.10.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## మందుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతి

వరంగల్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ అటవీ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్టల్లో 15 రోజులుగా రెండు రాష్ట్రాల పోలీసులు, సీఆర్‌పీఎఫ్, గ్రేహౌండ్స్ బలగాలు పెద్ద ఎత్తున 'కగార్' ఆపరేషన్ నిర్వహిస్తుండగా, ఇప్పటి వరకు పెద్ద ఎత్తున మావోయిస్టులే మృతిచెందారు. కాగా, గురువారం ఉదయం ములుగు జిల్లా వాజేడు మండలం, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ చేస్తుండగా.. మవోయిస్టులు పెట్టిన మందుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతిచెందడం సంచలనం సృష్టించింది. ఈ సంఘటనలో మరొక ఆర్ఎస్ఐ తీవ్రంగా గాయపడ్డారు. 15 రోజులుగా కర్రెగుట్టల్లో జరుగుతున్న 'కగార్' ఆపరేషన్‌తో మావోయిస్టులు రాష్ట్రంలోకి చొరబడకుండా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు సరిహద్దు జిల్లాల్లో పెద్ద ఎత్తున కూంబింగ్ జరుపుతున్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు అమర్చిన వందలాది మందుపాతరలను పోలీసులు నిర్వీర్యం చేస్తూ ముందుకు పోతున్నారు. ఈ క్రమంలో గురువారం మందుపాతర పేలడంతో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతిచెందారు.

## సింధు జలాల ఒప్పందంలో జోక్యం చేసుకోలేం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: సింధు నదీ జలాల ఒప్పందంలో తాము జోక్యం చేసుకోలేమని ప్రపంచ బ్యాంక్ స్పష్టం చేసింది. తమది కేవలం ఫెసిలిటేటర్ పాత్ర మాత్రమేనని తేల్చిచెప్పింది. ఈ ఒప్పందం విషయంలో భారత్, పాక్‌ల మధ్య ఒక సహాయకుడు లేదా మధ్యవర్తిత్వ పాత్ర తప్ప ప్రపంచ బ్యాంక్ మరే పాత్ర పోషించలేదని ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజరు బంగా చెప్పారు. సింధు, జీలం, చీనాబ్ నదుల జలాలను పంచుకునేందుకు 1960లో ఈ ఒప్పందంపై భారత్, పాక్‌లు సంతకాలు చేశాయి. ఏప్రిల్ 22న పహల్గాం దాడి నేపథ్యంలో భారత్ ఈ ఒపందాన్ని నిలుపు చేసింది.

ఈ సమస్యను ప్రపంచ బ్యాంక్ ఎలా పరిష్కరిస్తుందనే విషయంలో మీడియాలో చాలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి, కానీ అవన్నీ అసత్యాలు, ప్రపంచ బ్యాంక్ కేవలం ఒక ఫెసిలిటేటర్ పాత్ర మాత్రమే పోషించగలదు, అంతకుమించి మరే పాత్ర వుండబోదని అజరు బంగాను ఉటంకిస్తూ పిఐబి ఎక్స్ పోస్టులో పేర్కొంది.

# తెలంగాణ మోడల్‌ను అనుసరించండి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సామాజిక న్యాయంతోపాటు ఇతర అంశాల్లో తెలంగాణ మోడల్‌ను అనుసరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్రానికి సూచించారు. తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అనుసరిస్తున్న విధానాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు. ది హిందూ దిన పత్రిక ఆధ్వర్యంలో శుక్రవారం బెంగళూరులో 'ది హిందూ హడిల్-2025' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం రేవంత్ హైదరాబాద్ నుంచి ఈ కార్యక్రమానికి వర్చువల్ (వీడియో కాన్ఫరెన్సు)గా హాజరయ్యారు. సభికులు, వీక్షకులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకెళుతోందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన తదితర రంగాలపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా నెట్ జీరో సిటీ, ఫ్యూచర్ సిటీలకు రూపకల్పన చేసినట్టు వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను రద్దు, 360 కిలో మీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఆటోమొబైల్ రంగాలకు మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలను చేపట్టినట్టు వివరించారు. డీలిమిటేషన్‌కు తాము వ్యతిరేకం కాదని, కానీ కేంద్రం అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపి స్పష్టమైన ప్రాతిపదికను వెల్లడించాలని సీఎం డిమాండ్ చేశారు. అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రాలను శిక్షించకూడదని అభిప్రాయపడ్డారు. దేశంలో సామాజిక, రాజకీయ న్యాయం కోసం చర్చ జరగాలని కోరారు. భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. దేశ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న సైనికులకు అందరూ మద్దతు తెలపాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రెండు లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించామని రేవంత్ తెలిపారు. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సహేతుకమైన ప్రణాళికలతో పరిశ్రమలు, ఐటీ కంపెనీలను ఆకర్షించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జపాన్ పర్యటనలో తెలుసుకున్న అంశాల ఆధారంగా, జపనీస్ భాషను తెలంగాణలో నేర్పించి, ఆ దేశానికి మానవ వనరులను సమకూర్చే దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే దేశానికి మోడల్‌గా నిలిచిందని సీఎం అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టామని తెలిపారు.

# అవసరమైతే మళ్లీ సైన్యంలో చేరేందుకు సిద్ధం: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరిన వేళ తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధుల చిట్‌చాట్ లో మాట్లాడుతూ.. తాను 16 ఏండ్లకే సైన్యంలో చేరి, మిగ్ 21 ఫైటర్ జెట్ పైలట్‌గా పనిచేశానని గుర్తు చేశారు. భారత్ - పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చుతోన్న వేళ మాజీ సైనికుల సేవలు అవసరమని పిలుపు వస్తే.. మరోసారి సైన్యంలో చేరడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అంతేకాదు.. పీవోకేను భారత్ సంపూర్ణంగా స్వాధీనం చేసుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని అన్నారు. పాకిస్తాన్ సృష్టించిన ఉగ్రవాదులే ఆ దేశానికి సంకటంగా మారారని తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పాకిస్తాన్ రెండు భాగాలు కావడం ఖాయంగా కనిపిస్తోందని అన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు



శంషాబాద్ :అమృత్ తెలంగాణ: గుర్తు తెలియని వ్యక్తి శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంకు బాంబు బెదిరింపు ఈమెయిల్ శుక్రవారం పంపించారు. ఉదయం తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో అధికారిక వెబ్‌సైట్‌కు మెయిల్ వచ్చింది. పాకిస్థాన్‌తో భారత దేశానికి యుద్ధం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మెయిల్ రావడంతో ఆందోళన కలిగించింది. వెంటనే అధికారులు అప్రమతమై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎయిర్‌పోర్టు ఔట్ పోస్ట్ సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. అజ్ఞాత వ్యక్తి నుంచి ఎయిర్‌పోర్టు అధికారిక వెబ్‌సైట్‌కు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. 'ఏ క్షణమైన బాంబుతో ఎయిర్‌పోర్టును పేల్చివేస్తామని హెచ్చరిక.. మీ ప్రభుత్వానికి చెప్పండి.. మేము విశ్వసనీయమైన స్లీపర్ సెల్స్' అంటూ మెయిల్‌లో పేర్కొన్నాడు. అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు అధికారులు ఎయిర్‌పోర్టులో జాగిలాలు, బాంబు స్క్వాడ్, సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, ఇతర భద్రత విభాగాలు అణువణువునా తనిఖీలు చేపట్టాయి. అనంతరం బాంబు లేదని అధికారులు నిర్ధారించారు. బాంబు బెదిరింపుల విషయంలో ప్రయాణికులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీసులు తెలిపారు. ఈమెయిల్ పంపిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలైన జర్నలిస్టులతోపాటు వత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. వత్తిజీవితంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలు, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లిలోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తా మని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వత్తిపై ఆధారపడి జీవితం మొత్తం ఆ జర్నలిజానికే అంకితమైనవాళ్లు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనానికి చిన్న చిన్న మరమ్మత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 కోట్లను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000 పాటు ఐదేండ్ల వరకు, నెలకు రూ.3000 చొప్పున పెన్షన్, ట్యూషన్ ఫీజుల క్రింద ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదివే బాధిత జర్నలిస్టుల పిల్లలకు నెలకు రూ. 1,000 చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు రూ.8,98,39,000 మేర ఆర్థిక సహాయం చేసినట్టు చెప్పారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వత్తి అత్యంత కీలకమైనదని అన్నారు. తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. గడిచిన రెండ్రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతతతో ఎదురుచూస్తున్న ప్రజలకు జర్నలిస్టులు సమాచారాన్ని చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినరు కష్ణారెడ్డి, అకాడమి కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, సమాచార శాఖ జేడీ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం పరిష్కారం కాదు..



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఏ సమస్యకు యుద్ధం పరిష్కారం కాదని, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ (ఎఐఎంపిఎల్‌బి) శుక్రవారం పేర్కొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతపై బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదం మరియు అమాయక పౌరుల హత్య తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఇస్లామిక్ బోధనలలో, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రంధాలలో , మానవ విలువలలో ఉగ్రవాదానికి స్థానం లేదని పేర్కొంది. ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చలు, ఇతర దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేసింది. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదన్నది కూడా వాస్తవమని పేర్కొంది. దేశం, ప్రజల రక్షణ మరియు వారి రక్షణ కోసం తీసుకునే ప్రతి చర్యకు ఎఐఎంపిఎల్‌బి మద్దతు ఇస్తుందని ప్రకటించింది. క్లిష్టమైన సమయాల్లో ప్రజలు, రాజకీయ పార్టీలు, సాయుధ దళాలు మరియు ప్రభుత్వం కలిసి రావాలని స్పష్టం చేసినట్లు బోర్డు పేర్కొంది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై ఎఐఎంపిఎల్‌బి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. గురువారం జరిగిన ఆఫీస్ బేరర్ల ప్రత్యేక ఆన్‌లైన్ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు తెలిపింది. తమ 'సేవ్ వక్ఫ్ క్యాంపెయిన్'ను యథావిధిగా కొనసాగిస్తామని, అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బహిరంగ సమావేశాలు , కార్యక్రమాలను మే 16 వరకు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించరా?



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రాట్యుటీతో పాటు పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపులు జాప్యం కావడంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సకాలంలో చెల్లించకపోవడంతో పదవీ విరమణ చేసిన వారి సమస్యలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆర్థికంగా సమస్యలున్నాయని చెప్పడానికి నిరదర్శమని చెప్పింది. చెల్లింపులో జాప్యానికి కారణాలు ఏవైనా కావచ్చునీ, అయితే ప్రభుత్వ వైఫల్యమే అవుతుందని అభిప్రాయపడింది. ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని చెప్పింది. ఇలాంటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ఉచిత పథకాలపై పునరాలోచన చేయాలని సూచించింది. ఉచిత పథకాల వల్ల ఎదురయ్యే సమస్యలను కూడా పరిశీలించాలని కోరింది. ఇది విధాన నిర్ణయం కాబట్టి సుప్రీం కోర్టు కూడా జోక్యం చేసుకోలేదనీ, తాము కూడా ఉత్తర్వులు ఇవ్వడం లేదని పేర్కొంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం ఇవ్వలేదంటూ రిటైర్డు ఏ.ఈ ఎ.నరేందర్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను జస్టిస్ నగేశ్ భీమపాక విచారించారు., ఎలాంటి మచ్చ లేకుండా పిటిషనర్ 40 ఏళ్ల సర్వీసు పూర్తి చేశారని లాయర్ చెప్పారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ, ఆర్థిక సమస్యలు ఉన్నమాట నిజమేననీ, చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. వాదనల తర్వాత న్యాయమూర్తి పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపులో జాప్యంపై రోజు రోజుకు పెరుగుతున్న పిటిషన్లను పరిశీలిస్తే ఆందోళన కలుగుతోందన్నారు. నిర్దిష్ట కాలంలో చెల్లించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ పిటిషన్‌లపై విచారణను మూసివేస్తున్నా రోజు రోజుకు పెరుగుతున్న పిటిషన్‌లను చూస్తే పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ఈ పరిస్థితు ల్లో కొన్ని వ్యాఖ్యలు చేయకుండా ఉండలేకపోతున్న ట్టు చెప్పారు. గ్రాట్యుటీ, పదవీ విరమణ ప్రయోజనాలు దానం కాదని వ్యాఖ్యానించారు. పదవీ విరమణ కోసం దాఖలవుతున్న పిటిషన్‌లపై విచారణ సందర్భంగా ఉచిత పథకాల పేరుతో నిధులను మళ్లిస్తున్నట్టు లాయర్లు చెబుతున్నారని గుర్తు చేశారు. ఇవన్నీ విధాన నిర్ణయాల పరిధిలోకి వస్తాయని చెప్పారు. దీనిపైఎలాంటి వ్యాఖ్యలు చేయలేమని పేర్కొన్నారు. పిటిషనర్‌కు పదవీ విరమణ ప్రయోజనాలను రెండున్నర నెలల్లోపు చెల్లించాలని ఆదేశించారు. పిటిషన్‌పై విచారణను మూసివేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

తిరిగి సర్వీసులోకి తీసుకోండి

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ (ఏపీవీసీసీ)కి చెందిన ఏడుగురు దృష్టిలోపం ఉన్న ఉద్యోగులను ఏకపక్షంగా తొలగించడం చెల్లదని హైకోర్టు తేల్చి చెప్పింది. రెండు దశాబ్దాల క్రితం చేరిన ఉద్యోగులకు వయస్సు నిర్ధారణ పరీక్షల ద్వారా 2012లో నిర్బంధ పదవీ విరమణ ఉత్తర్వులు జారీ చేయడాన్ని తప్పుబట్టింది. ఈ ఉత్తర్వులను రద్దు చేస్తూ వారిని సర్వీసులోకి తీసుకోవడంతోపాటు తదనంతర ప్రయోజనాలను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. 1988, 1990ల మధ్య కాలంలో వికలాంగుల కోఆపరేటివ్ సంస్థలో చేరిన తమను ఉస్మానియా ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం నిర్వహించిన వయస్సు నిర్ధారణ పరీక్ష ద్వారా ఆగస్టు 2012లో తొలగించడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన ఎస్.మల్లేష్, ఇతరులు 2017లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ నగేష్ భీమపాక ఇటీవల పైవిధంగా తీర్పు చెప్పారు. నోటీసు కూడా ఇవ్వకుండా వారికి వైద్య పరీక్షలు చేసి ఉద్యోగాల నుంచి తొలగించడం చెల్లదన్నారు. షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, వైద్య పరీక్షలపై వివరణ తీసుకోకుండా ఉద్యోగులను తొలగించడం చెల్లదన్నారు. తొలగింపు ఉత్తర్వులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. వారికి రావాల్సిన వేతన బకాయిలతోపాటు పదవీ విరమణ ప్రయోజనాలను చెల్లించాలని కార్పొరేషన్‌ను ఆదేశిస్తూ తీర్పు చెప్పారు.

# జవాన్ మురళీ నాయక్ మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జమ్మూకాశ్మీర్‌లో పాకిస్తాన్ కాల్పుల్లో ఏపీకి చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. జవాన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు సీఎం విరాళం

దేశ సరిహద్దులను, ప్రజలను రక్షించే క్రమంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు భారత సాయుధ దళాలు వీరోచితంగా పోరాడుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. భారతీయునిగా తన ఒక నెల జీతాన్ని నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ఇవ్వనున్నట్టు శుక్రవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రభుత్వంలో, పార్టీలో తన సహచరులు, పౌరులు విరాళాలిచ్చేందుకు కదలాలని కోరారు. ఈ సమయంలో భారత సైన్యంతో మనమంతా ఒక్కటిగా నిలబడాలని పిలుపునిచ్చారు.


నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు ప్రజా ప్రతినిధుల విరాళం

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని రాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా భట్టి విజ్ఞప్తి చేశారు.

## 36 ప్రాంతాల్లో 400 డ్రోన్లతో పాకిస్తాన్ దుశ్చర్య

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గురువారం రాత్రి పాకిస్థాన్ జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్టు భారత సైన్యం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కర్నల్ సోఫియా ఖురేషీ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని వారు తెలిపారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్టు తెలిసిందన్నారు. వీటిలో అనేక డ్రోన్లను కూల్చేశాం. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నాం. ఈ దాడుల్లో అనేకమంది గాయపడ్డారు. పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుంది. ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులకు తెగబడుతుంది. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు పాక్ ప్రయత్నిస్తోందని వారు తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం... , హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,





ఎమ్మెల్యే సన్మానిస్తున్న ఆదాయ కమిటీ సభ్యులు



పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా తానూర్ మే 9 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని వడ్గవ్, గ్రామంలో హనుమాన్ మందిర విగ్రహ ప్రతిష్ఠాపన మరియు కలుశరోహణ మహెూత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆ హనుమాన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల చేత తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కీర్తనలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్. మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించుకోవాలని కోరారు. ఆలయ కమిటీ ఆయనకు స్వాగతించి శాలువతో సత్కరించారు. ఆయనతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు ఉన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని, ప్రభుత్వ సూచనల మేరకు లబ్ధిదారులకు వేగంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలను అందించాలన్నారు. ఈ నెల 12 వరకు డెస్క్, బ్యాంక్ లెవెల్ వెరిఫికేషన్ పూర్తి చేసుకొని , 13 వ తేది నుండి 19 వ తేదీ వరకు మండల్ లెవెల్ సమావేశాలు నిర్వహించుకోవాలని, అనంతరం కార్పోరేషన్ల వారీగా రెడీ చేసి 26 వ తేది వరకు పూర్తి జిల్లా లెవెల్ లో వెరిఫికేషన్ చేసుకొని 29వ తేదీ లోగా జిల్లా మీటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మొత్తం 48,175 రాగా అందులో 38,911 వెరిఫికేషన్ చేసి ఎక్సెల్ షీట్ లో బ్యాంకులకు పంపించడం జరిగిందనీ, మిగితా 27, 496 వెరిఫికేషన్ చేసి బ్యాంకులకు పంపించడం జరుగుతుందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మండల్, గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తుల లిస్టు ను పారదర్శకంగా ఎంపిక చేయాలని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025 ఎప్రిల్ 6 న ప్రారంభించిందని, దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువత స్వయం ఉపాధి వ్యాపారాలు ప్రారంభించడం లో వారికి ఆర్థిక సహాయం అందించే విధంగా ?3 లక్షల వరకు రుణ మొత్తాలు , 60% నుండి 80% వరకు సబ్సిడీలు, ఈ పథకం వ్యవస్థాపకత , ఆర్థిక వృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని , ఈ నెల 30 లోగా కమిటి ఆమోదించి



మంత్రికి నివేదికలు పంపించి జూన్ 2 న ఎంపిక చేసిన లబ్దిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా బ్యాంకర్స్ తప్పనిసరిగా 3, 4 కేటగిరిలో ఉన్న దరఖాస్తులను తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని బ్యాంకర్లకు సూచించారు. అధికారులు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, దరఖాస్తు ఎంపిక ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. గూగుల్ మీట్ లో ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, డీఆర్డిఓ బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆల్ మేజర్ బ్యాంక్స్, ఎంపీడీవోలు, ఎంపీఓలు , తదితరులు పాల్గొన్నారు.

## అస్పరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా నార్నూర్ లో రీచార్జ్ స్ట్రక్చర్స్, IHHLS, ఇందిరమ్మ ఇళ్లు, CC రోడ్లు, డ్రెయిన్ల పై సాచురేషన్ ప్రాతిపాదికన పనుల పురోగతి పై శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో drdo, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నార్నూర్ బ్లాక్ డెవలప్మెంట్ కోసం నీతి– ఆయోగ్ వాటర్ పునరుద్ధరణ ప్రాజెక్ట్ లో భాగంగా చెరువు పూడిక పనుల అప్ డేట్ పనుల వివరాలపై చర్చించి మండలంలోని 14 గ్రామాల్లో (బాలన్ పూర్, నార్నూర్, గంగాపూర్ ట్యాంక్ -1, ట్యాంక్ -2) 4 గ్రామాల పనులు నిరంతరంగా జరుగుతున్నాయని మిగతా చెరువుల పూడిక పనులు 2,3 రోజులో మొదలయి త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కమ్యూనిటీ సోక్ పిట్ 63 జిపి లలో మంజురుచేసి పనులు ప్రారంభించడం జరిగిందనీ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నీటిని పారవేయడానికి ఒక సరళమైన ఆర్థికంగా సమర్థవంతమైన పద్ధతిలో సెప్టిక్ ట్యాంక్ నుండి శుద్ధి చేసిన మురుగు నీటిని భూమిలోకి ఇంకెలా సోక్ పిట్ లు సాధారణంగా కప్పబడిన రంధ్రాలతో కూడిన గదులు, ఇవి నీటిని నెమ్మదిగా భూమిలోకి ఇంకిపోయేలా చేస్తాయని సోక్ పిట్ ల ఉపయోగం పర్యావరణానికి మేలు చేస్తుందని కమ్యూనిటీ సోక్ పిట్‌ల వల్ల కలిగే ప్రయోజనాలు: గ్రామీణ ప్రాంతాల్లో మురుగునీటి నిర్వహణకు ఒక సరళమైన ఆర్థికంగా సమర్థవంతమైన పద్ధతి, ప్రాంతీయ జల వనరులను కాపాడుకోవడానికి సహాయపడుతుంది, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది, ప్రజలకు పరిశుభ్రతను కల్పిస్తుందని గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టి లక్ష్యాలను సాధించాలని అన్నారు. స్వచ్ఛా భారత్ మిషన్ లో భాగంగా గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం IHHL వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పథకంలో భాగంగా నార్నూర్ మండలం సంబంధిత జీపీలలో నిర్మించతలపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని drdo ను ఆదేశించారు. రెంట్ , ఓన్ అంగన్వాడి కేంద్రాలు మొత్తం 77 లో పూర్తి కాని టాయిలెట్స్ EGS ద్వారా నిర్మాణ పనులు చేపట్టాలి. Awc లో త్రాగునీరు 51 లో 18 త్రాగునీటి వసతి , విద్యుత్ 48 లో 21 కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి, శ్యామ్ మామ్ పిల్లల పురోగతి, ఐరన్ ఫోలిక్ మాత్రలు, ఫాం ఫాంట్, బోర్ వెల్స్, డ్రింకింగ్ వాటర్, పొలంబాట, ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై చర్చించారు. వివిధ అంశాలలో ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని, క్రిటికల్ హాబిటేషన్ లలో పనులు వేగవంతం చేసి వర్షాకాలం రాకముందే ముగించాలి. ఈ కార్యక్రమంలో drdo రవీందర్, BAIF ఎన్జీఓ ప్రతినిధులు సాయి, సుధాకర్, రాకేష్, dwo, eepr, mpo, apo, తదితరులు పాల్గొన్నారు.

## హన్మాజీపేట నూతన బ్రిడ్జిపై తాత్కాలికంగా రాకపోకలు నిలిపివేత..

వేములవాడ. అమృత్ తెలంగాణ: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట నక్కవాగుపై శుక్రవారం నిర్మాణంలో ఉన్న నూతన బ్రిడ్జి వద్ద ఇరువైపుల జరుగుతున్న కాంక్రీట్ పనుల నేపథ్యంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. బ్రిడ్జి ఇరుప్రక్కల కూడా కాంక్రీటింగ్ పనులు కొనసాగుతున్నందున, వాహనదారుల భద్రత దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వాహనదారుల రాకపోకల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను బ్రిడ్జి పక్క నుంచి ఏర్పాటు చేశారు. బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున వాహనదారులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేసి, మళ్లీ సాధారణ రాకపోకలకు అనుమతించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.




# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన... పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా తానూరు మే 9 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని వడ్గం గ్రామంలో నూతన హనుమాన్, దేవాలయం మరియు విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి, బైంసా ఏఎంసి చైర్మన్ ఆనంద్ రావు పటిల్, డి సి సి బి డైరెక్టర్ నారాయణరావు పాటిల్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవిందరావు పాటిల్, మై శేఖర్ సాయిలు,పుండలిక్,శ్రీనివాస్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.



హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే


## పెళ్లికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలో జరిగినపలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన

కార్యదర్శి వేముల నాగరాజు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మర్సుకొల అశోక్, గౌతమ్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షల సందడి నెలకొంది. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినవారిలో వివిధ శాఖల అధికారులు గోవింద్, జీవరత్నం, శ్రీనివాస్, విజయలక్ష్మి, నరసింహారెడ్డి, అశోక్, శంకరయ్య, రామ్ గోపాల్, విష్ణువర్ధన్, ఖాలిక్ అహ్మద్, రాజేందర్, సుభాష్ తదితరులు ఉన్నారు.

## మట్టి తవ్వకాలకు అనుమతి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గ్రావెల్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకొనేవారు మొదటి గ్రావెల్ మట్టి / గ్రావెల్ ఉన్న ప్రదేశమును వెతికి మండల సర్వేయర్ లైసెన్స్ సర్వేయర్ తో స్కెచ్ గీయించుకొని, పాస్ బుక్, ఆధార్ లతో గ్రావెల్ అనుమతి కోసం ఉప సంచాలకులు గనులు భూగర్భ శాఖ, నిజామాబాద్ కి ఆన్ లైన్ (mines. telangana.gov.in) లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి ధరఖాస్తు ను పరిశీలించి సర్వే మరియు తనిఖీ చేసి తగు ప్రతిపాదనలు సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖ ఆదిలాబాద్ ఉప సంచాలకులకు పంపించడం జరుగుతుందని, ఉప సంచాలకులు తాత్కాలిక గ్రావెల్ కి అనుమతిస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు..



## సోషల్ మీడియా ఫేక్ ఐడి క్రియేట్ చేసి మహిళని వేధించిన వ్యక్తి పై కేసు

**సోషల్ మీడియాలో యువతి ని వేధించిన వ్యక్తి పై ఈ పెట్టీ కేసు.**

**షీ టీం ను సంప్రదించడంతో యువకున్నీ తీసుకువచ్చి బోథ్ పోలీస్టేషన్లో కేసు.**

**ఆదిలాబాద్ షీ టీం కై 8712659953**

**మహిళలకు యువతులకు అండ - దండ ఆదిలాబాద్ షీ టీం బృందం.బోథ్ ఎస్సై ప్రవీణ్**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ షీ టీం బృందాలు మహిళలకు యువతులకు రక్షణగా ఉంటూ వేధింపులకు గురి చేసిన వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నట్లు బోత్ ఎస్సై ప్రవీణ్ తెలిపారు. బోథ్ కు సంబంధించిన యువతి ని నిర్మల్ కి చెందిన సాయి అనే యువకుడు స్నాప్ చాట్ నందు వేధింపులకు గురి చేసిన ఫిర్యాదుతో ఆదిలాబాద్ షీ టీం బృందం నిందితున్ని రప్పించి బోత్ నందు ఈ పెట్టి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి వేధింపులకు గురైన, సోషల్ మీడియాలో పని ప్రదేశాలలో కళాశాలలందు పాఠశాలలందు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే ఆదిలాబాద్ షీ టీం బృందం ని సంప్రదించాలని తెలిపారు. ఆదిలాబాద్ షీ టీం బృందం నంబర్ 8712659953. ఆదిలాబాద్ షీ టీమ్ బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మహిళలకు అతివలకు సరైన సమయంలో స్పందిస్తూ త్వరితగతిన న్యాయం చేకూరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం బృంద సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో రాత్రి పదిన్నర తర్వాత వ్యాపార సముదాయాలు మూసివేయాలి - ఆదిలాబాద్ పట్టణ సీఐ బి సునీల్ కుమార్.

నిబంధనలు అతిక్రమించిన పది షాపుల యజమానులపై కేసులు నమోదు.
పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ లో, అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడం భాగంగా
3 రోజుల్లో రాత్రి పదిన్నర తర్వాత తెరచి ఉంచిన వ్యాపార సముదాయాల యజమానులతో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహణ.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : రాత్రి పదిన్నర తర్వాత వ్యాపార సముదాయాలను మూసివేయాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా పట్టణంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలువురు వ్యాపార సముదాయాల యజమానులు నిర్లక్ష్యంగా వహిస్తూ దుకాణాలను తెరిచి ఉండడంతో వారినీ ఈరోజు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు సీఐ బి సునీల్ కుమార్ కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెరచి ఉంచిన వ్యాపార సముదాయాలలో ముఖ్యంగా పాన్ షాప్, టీ షాప్ లు, కిరాణా షాప్, హోటల్స్, పలు రకాల వ్యాపార సంస్థల యజమానులు ఉన్నట్లు అందులోని పది మందిపై 10 కేసులు నమోదు చేస్తున్నట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ తెలిపారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలను తగ్గించడానికి, శాంతి భద్రతలను పరిరక్షించడానికి, ముఖ్యంగా యువత ప్రమాదాలను గురి కాకుండా చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా శ్రేయస్సుకి నిర్వహించే కార్యక్రమాలలో ప్రజలందరూ పోలీస్ శాఖ కు సహకరించాలని సూచించారు.

# సిబ్బంది కేసుల దర్యాప్తులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి.

సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా రెండు రోజుల శిక్షణ.
సైబర్ క్రైమ్స్, డిజిటల్ ఫోరెన్సిక్ సైన్స్, సి డి ఆర్ మరియు ఐపిడిఆర్ లపై పూర్తి శిక్షణ.
సైబర్ నేరాలు, నేరస్తులను కనుగొనడంలో అధునాతన పరిజ్ఞానం వినియోగంపై సిబ్బందికి శిక్షణ.
శిక్షణ లో పాల్గొన్న నూతన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సిబ్బంది పోలీసు వ్యవస్థలో అందించబడిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నేరస్థులను పట్టుకోవాడానికి నిష్ణాతులు కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. హైదరాబాద్ నుండి విచ్చేసిన సెంట్రల్ డిటెక్టివ్ ద్వారా ఆదిలాబాద్ లోని నూతన ఎస్ఐలు మరియు నూతన పోలీసు సిబ్బందికి నేరస్తులను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కనుగొనడంలో రెండు రోజులపాటు శిక్షణను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ వినియోగించుకొని నేరస్తుల ఖచ్చితమైన లొకేషన్ ప్రదేశాలను గుర్తించడం, నేరాలను కనుగోనబడడం, నేరాల దర్యాప్తు, టవర్ డంప్, కాల్ డేటా ఎనాలసిస్, లోకేషన్ లాంటివి పరిజ్ఞానాల్లో సైబర్ నేరాలు వినియోగిస్తున్న ప్రస్తుత పద్ధతులు వాటిని చేదించే విధానాలను సిబ్బందికి సంక్షిప్తంగా క్లుప్తంగా వివరించి శిక్షణను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరస్థుల వినియోగించే ఆపరేటింగ్ సిస్టం, ఐపీ అడ్రస్, లొకేషన్, లాంటివి కనుగొనే పద్ధతి లను వివరించారు. అదేవిధంగా నెట్వర్క్ ప్రొవైడర్లతో మాట్లాడి కావాల్సినటువంటి సమాచారాన్ని తీసుకునే విధానం, ఉపయోగించవలసిన యాప్ ల పనితీరు పై వివరించారు. అదేవిధంగా న్యాయస్థానం నందు నేరస్తులకు శిక్షలు పడటానికి కావలసినటువంటి పంచనామా రాయు విధానం, ముఖ్యంగా మహిళల మిస్సింగ్ కేసులలో, సోషల్ మీడియా నందు జరిగే సైబర్ క్రైమ్ ఫ్రాడ్ కేసులలో విచారణ చేయు పద్ధతులపై పూర్తి పరిజ్ఞానాన్ని సంపాదించి నిష్ణాతులు కావాలని సూచించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సిబ్బంది రెండు రోజులపాటు జిల్లా పోలీసు సిబ్బందికి పూర్తి పరిజ్ఞానాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, అఖిలేష్ రావు సైబర్ ఎక్స్పర్ట్, శ్రీధర్ డిజిటల్ ఫోరెన్సిక్ ఎక్స్పర్ట్, మహేందర్ రెడ్డి సిడిఆర్ మరియు ఐ పి డి ఆర్ ఎక్స్పర్ట్ హైదరాబాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ జి లో సమ్మర్ క్యాంప్



సమ్మర్ క్యాంప్లో టెన్నిస్ ఆడుతున్న విద్యార్థులు




పిల్లలకు చెస్పై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు



సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 9 అమృత్ తెలంగాణ ఈ నెల ఒకటో తారీకు నుంచి సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలతో నిర్మల్ మండలంలో ఈ సమ్మర్ క్యాంప్ మండలాల్లోనే నడుస్తుంది అన్ని మండలాల్లో తొమ్మిది రోజులు సమ్మర్ క్యాంప్ నడుస్తోంది పిల్లలకు మంచి ఆరోగ్యము మానసిక ఒత్తిడి మరియు మొబైల్ ఫోన్ తో దూరంగా ఉండటం ఎండ వడదెబ్బ బారిన పడకుండా ఉదయము7:00 నుండి 10:00 10 వరకు నిర్వహించడం జరుగుతోంది ప్రతిరోజు యోగ మరియు ఎక్సర్సైజ్ సూర్య నమస్కారాలు కబడ్డీ వాలీబాల్ టెన్నికాయిట్ చెస్ ఆడిపించడం జరుగుతుంది . సమ్మర్ క్యాంప్ లో మండల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయులు స్కూల్ PD దేవేందర్. PD రాథోడ్ సుధాకర్. సంపత్ PET మరియు ఆ టైం క్రాఫ్ట్ మేడం డైలీ పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది దాదాపు నర్సాపూర్ హై స్కూల్ గ్రౌండ్ లో 80 మంది విద్యార్థులు హాజరైతుంద్రు

# పశువులను కడగడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరి మృతి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మే 9 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తరాటి గ్రామానికి చెందిన ముక్కెర గంగాధర్, 41. తన కొడుకు రిన్నులు ఎద్దులను తీసుకొని శుక్రవారం మధ్యాహ్నం తూరటి గ్రామ శివారులో గల ఊర చెరువుకు ఎద్దులను కడగడానికి చెరువులోకి గంగాధర్ దిగాగా ప్రమాదవశాత్తు ఈతరాక అట్టి నీటిలో మునిగి చనిపోయినాడు అని తన భార్య ముక్కెర సుమలత, పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు దరఖాస్తు ఇవ్వగా ఏఎస్ఐ శంకర్, కేసు నమోదు చేసి విచారణ చేపట్టిరు.

# సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంటిపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాము..

టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య



కలెక్టర్కు మెమోరండం అందజేస్తున్న జర్నలిస్టులు




నర్సాపూర్ జి తాసిల్దార్ కు మెమోరండం అందజేస్తున్న జర్నలిస్టులు

నిర్మల్ జిల్లా మే 9 అమృత్ తెలంగాణ, ఎలాంటి నోటీసు లేకుండా విజయవాడలోని తెలంగాణ సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి నివాసానికి వెళ్లి భయభ్రాంతులకు గురిచేసిన ఏపీ పోలీసులు తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య అన్నారు. టీయుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కు అభిలాష అభినవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళుతున్న కారణంగా జర్నలిస్టులను భయపెట్టి అదుపులో పెట్టుకోవాలన్న ఏకైక లక్ష్యంతో ఏపీ పోలీసులు కార్డన్ సెర్చ్లో భాగంగా బలవంతంగా ఇంట్లో చోరబడి తనిఖీలు చేశారనీ పేర్కొంటూ ఆ తనిఖీల్లో ఏమీ లభించలేకపోయినా కేవలం రాజకీయ కక్షపూరిత కుట్రలో భాగంగానే సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని ఇబ్బంది పెట్టాలన్న వ్యూహంలో భాగంగానే తనిఖీలు చేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని జర్నలిస్టులను, ఎడిటర్లను నియంత్రించుకోవాలనుకోవటం మతిలేని చర్యగా భావిస్తున్నామనీ అన్నారు. తనిఖీలుగా పేరు చెప్పినా మేం అది దాడిగానే భావిస్తున్నామనీ, ఏపీ పోలీసుల తీరుపై అన్ని యూనియన్లు ఖండించాయని అన్నారు. ఏపీలో జర్నలిస్టులపై మొదలైన పోలీస్ వేధింపులను తక్షణమే ఆపకపోతే జాతీయ స్థాయిలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. నిరసనలో టీయుడబ్ల్యూజే ఐజేయు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కైలాస్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, పూసల పోశెట్టి, సంయుక్త కార్యదర్శులు కే రాజు,వెణు, ప్రచార కార్యదర్శి రాజేశ్వర్, రాసం శ్రీధర్ ,డిఎస్ మధు, సాయందర్, శేషగిరి రాజ్,అల్లం అశోక్, మహేష్, మహేష్ రావు, ఆనంద్, వినోద్,రంజిత్,సాక్షి విలేఖరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కాంట్రాక్టర్ గట్ట ప్రవీణ్ భౌతిక గాయాన్ని నివాళులు అర్పించిన కంది శ్రీనివాస్ రెడ్డి



నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ అదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ నివాసి ప్రముఖ కాంట్రాక్టర్ గుట్ట ప్రవీణ్ గుండె పోటుతో మరణించడంతో వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన కంది శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ద్రిగ్భంతి వ్యక్తం చేసారు..

# అవగాహన సాగుతో అధిక దిగుబడులు..



ముధోల్: అమృత్ తెలంగాణ: వ్యవసాయంపై అవగాహనతో పంటల సాగులో నాణ్యమైన ఉత్పత్తులను,అధిక దిగుబడులు సాధించవచ్చని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు సేంద్రియ ఎరువులతోని అధిక దిగులు సాధించవచ్చని పేర్కొన్నారు అధిక యూరియా వాడుతున్నారని దీంతో భూమి సారం కోల్పోతుందని అన్నారు. కెపాసిటీ మించి రసాయన ఎరువులు వాడకూడదని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన సలహా సూచనలు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాదించాలని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వలన భూసారం పెరగడంతో పాటు రైతుకు ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తాయని పేర్కొంన్నారు. అలాగే ఏరువాక ,వ్యవసాయ పరిశోధనా స్థానం ముధోల్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నర్సయ్య మాట్లాడుతూ రైతులు భూమిని కాపాడాలని పేర్కొన్నారు. ఎక్కువ రసాయన ఎరువులతో పాటు యూరియా వలన భూమిలోని సారమంత కోల్పోయి నిర్జీవంగా మారుతుందని దీంతో దిగుబడులు తగ్గుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరు తాము సూచించిన సలహా సూచన లు పాటిస్తూ అధిక దిగుబడును పొందాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం భృహత్తర కార్యక్రమం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలన్నే కార్యక్రమం శ్రీకారం చుట్టిందని అన్నారు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, డిఎఓ అంజిప్రసాద్,ఆర్టికల్చర్ జిల్లా అధికారి రమణ,ఎడిఎ వినయ్ బాబు,శాస్త్రవేత్తలు డా. విజయ్ కుమార్,డా. కార్తీక్,జావిద్ బాషా, నాయకులు నర్సగౌడ్, కోరి పోతన్న,టి రమేష్,దేవోజి భూమేష్,సురేందర్ రెడ్డి,సాయినాథ్,రామ్ నాథ్, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలోనే టోల్ ప్లాజా నిర్మించాలి..

భిక్కనూర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై నూతనంగా నిర్మిస్తున్న టోల్ ప్లాజా నిర్మాణాన్ని గతంలో చూపించిన ప్రభుత్వ స్థలంలో కాకుండా రైతులకు ఇబ్బంది కలిగే విధంగా తాత్కాలికంగా కొనసాగుతున్న టోల్ ప్లాజా పక్కన నిర్మాణ పనులను ఆపాలని కోరుతూ శుక్రవారం టోల్ ప్లాజా వద్ద రైతులు ఆందోళనకు దిగారు. గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలం విశాలంగా ఉందని, కేవలం కాంట్రాక్టర్ స్వలాభం కోసం నేషనల్ హైవే అథారిటీ అధికారులు, టోల్ ప్లాజా కాంట్రాక్టర్ సూచనల మేరకు రైతుల భూములను ఆనుకొని నిర్మాణ పనులు చేపట్టారని దీంతో గత 60 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు దారి లేక పంటలు పండించే పరిస్థితి ఉండదన్నారు. వెంటనే నిర్మాణ పనులను ఆపి ప్రభుత్వ స్థలంలోనే టోల్ ప్లాజా నిర్మాణ పనులు చేపట్టాలని శుక్రవారం ఆందోళన నిర్వహించారు. రైతుల పొట్టగొట్టే విధంగా టోల్ ప్లాజా నిర్మాణ పనులు ప్రారంభమైనందున రైతులు కోర్టులో కేసు వేశారు. కోర్టు స్టే ఇచ్చిన సంబంధిత సిబ్బంది నిర్మాణ పనులు చేపట్టడం సబబు కాదన్నారు. విషయం తెలుసుకున్న సీఐ సంపత్ కుమార్ కోర్టు సూచనల మేరకు ప్రస్తుతం నిర్మాణ పనులను ఆపివేయిస్తున్నట్లు తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్నందున



తీర్పు వచ్చేవరకు రైతులు ఆందోళన విరమించాలన్నారు. సుమారు గంటపాటు ఆందోళన నిర్వహించిన రైతులు తమకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్లు దాఖలు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ప్యానెల్

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: కొండా లక్ష్మణ్ బాపూజీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు. పట్టణ పద్మశాలి సంఘం సంఘానికి ఈ నెల 25న పద్మశాలి ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల దాఖలు నేటి నుంచి ఈ నెల 11 వరకు వేయనున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అభివృద్ధి కమిటీ ప్యానెల్ లో అధ్యక్షులుగా పెంటమ్ దత్తాద్రి, ప్రధాన కార్యదర్శిగా చోటి భూమేష్, ఉపాధ్యక్షులుగా భీమర్తి రవి, కన్నా దుబ్బ రాజం, బాగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా బీ.జి. ప్రసాద్, భూస రవి, ఎనుగందుల సుభాష్, కోశాధికారి గా మోర సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కస్తూరి గంగరాజు, ప్రచార కార్యదర్శి గా బూస శ్రీనివాస్ లు మార్కండేయ మందిరంలో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు ఎస్సార్ సత్యపాల్, అమృతపురం గంగాధర్, బిల్ల మహేష్, మదన్మోహన్, సిలివేరి గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా అడ్వకేట్ గంగా ప్రసాద్ ను నియమించారు.



# జై జవాన్, జై కిసాన్ నినాదాలతో మారుమోగిన తిలక్ గార్డెన్

కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తిలక్ గార్డెన్ లో శుక్రవారం ఉదయం తాటి మణెమ్మ రాములు ఫౌండేషన్ టి ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ తిలక్ గార్డెన్లో వాకర్స్ అసోసియేషన్ యోగ సభ్యుల సహకారంతో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని నిర్వహించారు.జై జవాన్ జై కిసాన్ నినాదాలతో తిలక్ గార్డెన్ మారుమోగింది. దేశ రక్షణలో అర్నిశలు కాపలా కాసే నలుగురు సైనికులకు, మానవాళికి ఆహారాన్ని అందించే రైతన్నలకు ఘనంగా సన్మానం చేశారు. సైనికులుగా పనిచేసి విశ్రాంత జీవనంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎడమ కంతి రాంరెడ్డి, సూరహర ప్రసాద్, దాసరి బాబు, బన్నీ రూపేష్ లను, భూమాతను నమ్ముకుని వ్యవసాయాన్ని వృత్తిగా చేసుకుని జీవిస్తున్న ఆదర్శ రైతు పోత రెడ్డి ని టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం, కో చైర్మన్ తాటి అశోక్ కుమార్, సెక్రెటరీ తాటి సత్యనారాయణ, తాటి లత తో కలిసి ఘనంగా సన్మానించారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

జుక్కల్ :అమృత్ తెలంగాణ: మండలంలోని పలు గ్రామాలలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే వివాహ వేడుకలలో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జుక్కల్ మండలంలోని ఖండేబల్లూరు మరియు పడంపల్లి గ్రామాలలో జరిగిన కార్యకర్తల వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. వివాహ వేడుకలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ను చూసి కార్యకర్తలు తమ నాయకుడు పిలవగానే ఈ ఒక్క కార్యక్రమానికి హాజరు అవుతున్నారని కార్యకర్తలు పావుడే బస్వంత్ తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు విట్టు పటేల్ , వాసరే రమేష్ , బుల్లి గంగాధర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గర్భిణీలు వైద్యుల సూచనలు పాటించాలి

భిక్కనూర్ :అమృత్ తెలంగాణ: గర్భిణీలు వైద్యుల, ఆరోగ్య సిబ్బంది సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిలోని సుఖ ప్రసవం అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ అధికారి యేమీమా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. గర్భిణీలు పౌష్టికాహారాన్ని



తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు ఉన్నారు.

# ఆపరేషన్ సింధూర్ కు మద్దతు..

భిక్కనూర్:అమృత్ తెలంగాణ:ఆపరేషన్ సింధూర్ లో పోరాడుతున్న మన భారత ప్రభుత్వ త్రివిధ దళాలకు మద్దతుగా దైవభక్తి కూడా భారత సైన్యానికి ఉండాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ0 దేవాదాయ ధర్మాదాయ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్ర శివారులో ఉన్నా దక్షిణ కాశీ శ్రీ సిద్ధరామేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ, అర్చకులు రాజేశ్వర శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

మెడికల్ అసోసియేషన్ మద్దతు

భిక్కనూరు మండలం మెడికల్ అసోసియేషన్ ఆపరేషన్ సింధూర్ కు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ప్రతి ఒక్క భారత సైనికుని వెంట దేశ ప్రజలు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది



గజ్జెల భిక్షపతి, ఆలయ సిబ్బంది, మెడికల్ అసోసియేషన్ సభ్యులు రమేష్, అక్తర్ పాష, రమేష్, బారీ, తదితరులు ఉన్నారు.


# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ


సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పొస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



ఈశాన్యామహేశ్వరి

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com